# పెనీవనిత

## గొల్లపల్లి సూర్యకుమారి

ఒంతా ఒక్కసారి ఝల్లుమంది. ఏదో తియ్యని బాధ చేసతుంటే ఒళ్ళో వున్న పిల్లవాడి తలపై చెయ్యివేసి ప్రేమతో మరింత దగ్గరగా రొమ్ముకు అదుముకుంది.

ఒక్క నిముషమే! మరునిముషంలో బుల్లి బుల్లి చేతుల్తో రొమ్మును తోసివేసి ఏడుపు సాగించాడు.

"ఊరుకోమ్మా! ఊరుకో! మా బుజ్జివి కదూ"! పసివాడ్ని ఊరడించబోయింది. వాడి ఏడుపు తారస్థాయికి చేరుకుంది. ఒళ్ళో ఉండటం ఇష్టంలేనట్టు ఎగిరెగిరి పడుతున్నాడు.

ఆమె కర్థమైంది. తన తప్పు తెలుసుకుంది. భగవాన్! పై పంటితో క్రింది పెదవి నొక్కి పట్టింది బాధగా! అప్రయత్నంగా ఆమె కంటినుండి నీరు వచ్చింది. జోకొట్టు హాహ్హలు పెట్టేసుకుంది. పిల్లవాడ్ని భుజాన వేసుకొని అటూ ఇటూ తిప్పసాగింది. ఏడ్చి ఏడ్చి అలసి సొలసి నిద్రపోయాడు. నెంపాదిగా పక్క మీద వేసింది.

ఏదో ఆరాటం, భయం, ఆవేదన ముసుకుముడిగా నాటిపోయాయి మెను. గట్టిగా ఆమె చేతులు గుండెలపైకి వెళ్ళాయి. ఆవేశంతో రొమ్మును గట్టిగా నొక్కింది. మళ్ళా మళ్ళా నొప్పిపుట్టింది. కానీ కనీసం ఒక్క పాలచుక్క కూడా రాలేదు. రాదు. కారణం ఆమె జగన్నాథం భార్య. కానీ బాబుకి తల్లికాదు. స్థన్యాన్ని సవ్వరించి వాడి నోరు పీకింది పాపం. తాను తల్లికాదని ఆ పసివాడి క్కూడా తెలిసిపోయింది. అందుకే సుతి మెత్తగానైనా విదిలించేసాడు తనని. దుఃఖంతో ఆమె గుండెలు ఎగిరెగిరి పడుతున్నాయి.

"సంధ్యా! ఓ సంధ్యా!" పిలుపుతోపాటు తలుపు చప్పుడు కూడా విన్పించింది. "వస్తున్నా" గబగబా కళ్ళు తుడుచుకుని లేచి తలుపు తీసింది.

"చాలామంది జనం వున్నారు బాగా ఆలస్యమైపోయింది. బాబు పడుకున్నాడా ఏడవలేదు కదా! పాల టైమ్ అయింది వాడికి. వెళ్ళావే కాని నా ధ్యాసంతా వాడిమీదే ఉంది. నసొంటి నీకు శమ కలిగించాను ఏం అనుకోకు. మంచంపై పడుకున్న పసివాడ్ని భుజాన వేసుకొని వెళ్ళిపోయింది పక్కింటావిడ. భర్త అనారోగ్యరీత్యా హాస్పటల్‌కు వెళ్ళింది. బాబును తీసుకెళ్ళటం ఇష్టంలేక సంధ్య దగ్గర వదిలివెళ్ళింది ఆమె.

మాటామంతి లేకుండా ఆమె వెళ్ళిన వైపే చూస్తూ నిలబడిపోయింది సంధ్య.

"గుమ్మంలో నించుని ఎవరికోసం చూస్తున్నావు! ఎన్నిసార్లు చెప్పాను అలా వీధిలో నిలబడకు ఈ వీధి మంచిదికాదన్ని నా మాట ఖాతరులేదా! పద లోపలికి" వెర్రి కేకలేస్తూ ఆమెను తోసుకుంటూ లోపలకు వెళ్తున్న జగన్నాథం దగ్గర గుప్పున వాసన కొట్టింది.

మాటాడకుండా తలుపేసి లోపలకు వచ్చేసింది. బట్టలైనా విప్పకుండా మంచానికి అడ్డంపడిన భర్తను చూడగానే అసహ్యమేసిందామెకు. అసహ్యమేసినా చిరాకు కల్గినా బాధపడినా అన్నిటికీ తలవంచాలి. ఒక భర్తకు భార్యగా ఇవన్నీ భరించాలి తప్పదు. చిన్నగా నిట్టూర్చిందామె. అతను ఆ టైమ్‌లో భోజనంచెయ్యడు. ఆమెకూ చెయ్యాలనిపించలేదు. మంచం పైనున్న దిండు తీసి క్రింద వేసుకోబోయింది.

"ఏం పొగరా! మొగుడి పక్కన పడుకోడాని క్కూడా బతిమాలించుకోవాలా"! చెయ్యిపట్టి విసురుగా లాగాడు.

ప్రతిఘటించలేదు. ఆమెకు తెలుసు తనీ సమయంలో ఏం మాట్లాడినా, అతనికెదురు తిరిగినా ఫలితం ఉండదు. పైగా భార్యనే రేప్ చేసిన భర్తగా అతన్ని అనుకోడం ఇష్టంలేక మనసుకు నచ్చ చెప్పకుని శరీరాన్ని అతనికి అప్పగించేస్తుంది. ఇప్పుడూ అదే జరిగింది.

పెళ్ళి, సంసారం అదంతా ఓ కల! జగన్నాథంతో పెళ్ళి అనగానే అందరి కన్యల్లాగే తనూ పరవశించిపోయింది. మధురంగా, మరపురాని రోజుగా నిలిచిపోయే తొలిరేయి తన అనుభవంలోకి రాలేదు. తిరుగుబోతు అని తెలిసి కూడా ఆశ్చర్యపడింది. చదువు, సంస్కారం వున్న మనిషి ఇలా పతనమవటానికి ఏదో కారణం ఉండకపోదు అని తలచింది. పోనీ డబ్బా ఉహూ ఎంతా కష్టపడితే వచ్చే జీతం రాళ్ళు తప్ప మరో పైసా పైసంపాదన లేని ఉద్యోగం. కానీ తెలుసుకొన్నదొక్కటే. ముందు పొరపాటు తరువాత అలవాటు ఇప్పుడు తన గ్రహపాటు. తాగి తిరిగి ఇంటికొచ్చిన అతనికి తన శరీరంతో ఆడుకోవడమే తెలుసుకానీ దానికీ ఒక మనసుందని ఆ మనసుకు బాధ కల్గుతుందన్న ధ్యాస లేదు. భర్త, సంసారసుఖం అంటేనే విరక్తి కల్గేలా ప్రవర్తించాడు ఈ మూడేళ్ళు. అందుకే అలవాటయిపోయింది. అయినా అవన్నీ భరించింది. ఏదో ఆశ. మరేదో చిన్న కోరిక.

ఇల్లాలిగా ఇంత నరకయాతన అనుభవిస్తున్న తను తల్లిగా మారితే తన సంసారం ఒక ఒడ్డుకు చేర్చబడుతుందేమో అన్న ఆశ. కాని ఆ ఆశను నిరాశ

### కథ వెనుక కథ



మొట్టమొదటిగా రచనలు చెయమని నన్ను ప్రోత్సహించింది మా నాన్నగారు తమిరి చిన్మయాచార్యి గారు. వివాహరీత్యా మామయ్యగారు గొల్లపల్లి సింహాచలంగారు, భర్త లక్ష్మణరావుగారి వల్ల నా రచనలకు ఎటువంటి ఆటంకం కలగకపోవటం నా అదృష్టం. ఇకపోతే ఈ కథ వ్రాయాలనే ఆలోచన కల్గించింది మా మూడేళ్ళ బాలమురళీ కృష్ణ.

విసిగి, విసిగి వేసారిన ప్రాణానికి చిన్నపిల్లల అల్లరి చేష్టలు, చిలిపి మాటలు ఊపిరి పోస్తాయని నా అభిప్రాయం, నా అనుభవం. ప్రతి స్త్రీ మాతృమూర్తి కాలేదు. కావాలనే తపన ఉండటం సహజం. మారుతున్న కాలానికి అనుగుణంగా మనం మారుతున్నాం (మారాలి) తన రూపానికి ప్రతిరూపాన్ని చూసుకోవాలనే ఆరాటం బాధ వున్న స్త్రీ మరో మార్గాన్ని వెతుక్కోవటం తప్పకాదని నాకనిపించింది. (అందుకే ఈ కథ వ్రాయాలనిపించింది). తెగించినా విధి వెక్కిరించిన అభాగ్యులెందరో వున్నారు. అందుకే ఈ కథ వ్రాయాలనిపించింది.

—గొల్లపల్లి సూర్యకుమారి

C/o గొల్లపల్లి లక్ష్మణరావుగారు పులిగెడ్డవారి వీధి, విజయనగరం

చేసాడు దేవుడు. ఎన్నిసార్లు తను డాక్టరు దగ్గరకు రమ్మన్నా అతను రాడు. నాకేం లోపంలేదు. నువ్వెళ్ళి పరీక్ష చేయించుకో అని .. భయంతో, బెదురుగా వెళ్ళినా తన భయం నిజంకాలేదు. మీకేం పర్వాలేదు. మీ ఆయన్ని రమ్మనండి అతన్ని టెస్ట్ చేయించుకోమనండి అన్నప్పుడు గుండె గుభేల్‌మంది. ఈ జన్మలో అతను డాక్టర్ను కలవడు. అతనికి అతని ఆరోగ్యం ఎలా దిగజారిపోయిందో! ఉన్న ఒక్క ఆశ పోయింది. ఎంత రంపపుకోతకు గురైనా నవమాసాలూ మోసి, తన రూపాన్ని తన స్తన్యాన్ని అందించి తృప్తిగా జీవించాలని కోరుకుంటుంది ఆడది. తనో! ఎప్పటికీ ఇలా గొడ్డులా అతనికి శరీరాన్నర్పించి మనసులేని మనువుతో ఛీ ఛీ ఆలోచించలేక పోయింది. అవిరామంగా కళ్ళు వర్షిస్తుంటే తుడుచుకోవాలనిపించక పక్కకు వత్తిగిల్లింది. గుర్రు పెట్టి నిద్రపోతున్న భర్తను చూసింది. మరు నిముషంలో దిండు తీసుకొని నేలపై వేసుకుని మేనువాల్చింది. ఆలోచనలతో అలసిపోయిన ఆమెను నిద్రాదేవి సేదదీర్చింది.

* * *


"జగన్నాథం! ఒరే జగ్గూ" తలుపు దబదబా బాదేస్తున్నారు.

ఉరుముల, మెరుపుల హోరుతో కుండపోతగా కురుస్తున్న వాన జోరులో తలుపు చప్పుడు ఒకంతట విడపడలేదామెకు.

"ఎవరూ"

"నేను సంధ్యా! చంద్రాన్ని తలుపు తియ్యి" గట్టిగా కేకపెట్టాడు.

చటుక్కున తలుపు తీసిందామె.



"అబ్బ· సాపుగంట నుండి అరుస్తున్నాను. జగ్గులేడా! మైగాడ్ ఫేన్ ఆర్పేయ్ చలి వేస్తుంది" వర్షానికి బాగా తడవడంవల్ల కొద్దిగా వణుకుతూ మాట్లాడుతున్నాడు.

ఆమెకు అయోమయంగా ఉంది. భయంగా కూడా ఉంది. పెద్దగా రాత్రయి పోలేదు. అయినా ఈ వర్షంలో అతను ఆలోచిస్తూనే అతనికి టవల్ అందించింది.

విసురుగా వీసిన గాలికి తలుపు ధన్‌మని మూసుకుపోయింది. టప్‌మన్న శబ్దంతో ఫ్యూజుపోయి ట్యూబ్‌లైట్ ఆరిపోయింది. కెవ్వుమన్న కేక వేసిందామె.

సంధ్యా! భయమా! అగ్గిపెట్టెదిగో! అవునూ నువ్వక్కడే ఉండు నేను వెలిగిస్తాను" అగ్గిపుల్ల తీసి వెలిగించాడతను. దీపపు బుడ్డి వెలికేలోగా మరో రెండు అగ్గిపుల్లలు వెలిగించాడతను.

"బాప్‌రే వర్షం నిన్న కేంపుకెళ్లాను. బయల్దేరేటప్పుడు మబ్బులు చూసి మానేద్దామనుకున్నాను. ఒక గంటే కదా ప్రయాణం వెళ్ళిపోలేనా అనుకున్నాను. తీరా బస్ దిగ్గానే, వాన పట్టుకుంది. ఏ రిక్షావాణ్ణి అడిగినా నాలుగు,అయిదు చెప్తున్నాడు. కొంచెం వెలిసింది: నడిచి వచ్చేసాను. మా ఇల్లు దగ్గరయ్యేసరికి పెద్దదయిపోయింది వాన. జగ్గు ఇంకా రాలేదా!" తన రాకకు కారణం చెప్తూ ప్రశ్నించాడు చంద్రం:

"లేదు మీరు తడబడి పోయిందామె. ఉన్న ఒక్క గదిలోనూ దీపపు వెలుగులో అతనితో ఆమెకు ఏమిటో ఇబ్బందిగా ఉంది. అదీగాక ఈ సమయంలో భర్త వస్తే అన్న భయం కూడా ఉంది. ఆమె భయానికి తగ్గట్టు కిటికీ రెక్క గాలికి విసురుగా కొట్టుకుంది. లోపలకు వచ్చిన చిరుజల్లుకు దీపపు బుడ్డి ఆరిపోయింది.

"అరే" ఫేంటు జేబులోంచి అగ్గిపెట్టె తీసాడు. ఖాళీ అయిపోయిందది.

"సంధ్యా"

"ఊఁ!"

"అగ్గిపెట్టె లేదా! నా పెట్టెలో పుల్లలు అయిపోయాయి"

"ఉంది అరమారలో – నాకు" ఎక్కడో పిడుగు పడింది.

మరోసారి కెవ్వుమంది ఆమె.

"సంధ్యా! ఒక్క ఉదుటున ఆమెను అక్కున చేర్చుకున్నాడు. భయంలేదు. నేనున్నానుగా!" చిన్నగా వీపు మీద తట్టాడు.

బల్లిలా భయంగా హత్తుకుపోయిన ఆమె మరో లోకంలోకి వెళ్ళిపోయింది. మృదువైన ఆ పిలుపులో మాధుర్యం సుతిమెత్తని అతని కరస్పర్శ హాయిగా మత్తుగా

వుందామెకు. పొందలేను అనుకున్న అనుభూతి చవిచూస్తున్న ఆనందం ఉద్రేకం కల్గాయామెలో. బలంగా పెనవేసుకుపోయిందామె. వల్లగా ఉన్న అతని గుండెకు వెచ్చటి ఊపిరి తగలగానే శరీరం వేడెక్కింది. ఆ వేడిలో హాయి గుర్తుకురాగా మరింతగా తనలో ఇముడ్చుకున్నాడామెను. తప్పు చేస్తున్నామన్న భావన ఇరువురికీ రాలేదు.

"సంధ్యా! నిన్న జరిగిన దానికి" ఎలా చెప్పాలో తెలియక తడబడ్డాడతను. నెమ్మదిగా తన అరచేత్తో అతని నోటిని మూసేసింది.

"నిన్న జరిగిందానికి క్షమించు అంటావు అంతేనా చంద్రం కానీ అవకాశం అటువంటిది అవసరం మనది. ఇందులో ఇద్దరికీ భాగం ఉంది. అయితే మనం అనుకోవ టంలోనే తప్పొప్పులుంటాయి. నిన్న జరిగింది తప్పు! ఇవాళ జరిగితే అలవాటు. ప్లీజ్ చంద్రం నన్నర్థం చేసుకో" అతనిపై వాలి వెక్కి వెక్కి ఏడ్చిందామె.

క్షణంలో సగం సేపు బిత్తరపోయాడు. క్షుణంగా ఆమె సంసారం గురించి తెలుసు. జగ్గు అతను ఒక్కప్పటి స్నేహితులు. ఇప్పుడు ఈ ఊరు రావటంతో ఏడాదిగా మళ్ళీ స్నేహం పుంజుకుంది. కానీ ఆమె హృదయంలో ఇంత బడబాగ్ని దాగి ఉందని అతనికి తెలియదు.

"సంధ్యా! ప్లీజ్ ఏమిటిది! జగ్గు!"

"రానీ చంద్రం పర్వాలేదు. రోజుకొకరితో తాగుతూ తిరుగుతూ సర్వసుఖాలు అనుభవించే మనిషి అతను. ఆ మనిషితో. కాపురం చెయ్యలేక చావలేక బ్రతుకుతున్నాను నేను. నిన్నటి సంఘటన యాదృచ్ఛికం కావచ్చు కానీ నా జీవిత మలుపుకునాందీ కావచ్చు. తప్పన్నది స్త్రీ పురుషులిద్దరికీ సమానమే! నేను చేసిందే తప్పైతే అతను చేసింది తప్పన్నర. నేను ఎవరికీ భయపడదలచుకోలేదు. భయంతో నా బ్రతుకు బండబారిపోతే అందువల్ల నష్టం నాకేగానీ అతనికి కాదు. నా ఈ పని నీకిష్టమైతే ఇప్పుడే వెళ్ళిపో! లేదూ" మౌనంగా చూసిందతని వైపు.

చంద్రం చేతులు ఆమె వీపును చుట్టేసి అతనికి దగ్గరగా లాక్కున్నాయి. ఆమెలో ఒక విధమైన తెగింపు ధయిర్యం బయలుదేరాయి. అవును తను తల్లికావాలి. అందరిలా గర్వంగా తన బిడ్డను హృదయానికి హత్తుకుని

"సంధ్యా"

"ఊ"

"ఏమిటి ఆలోచిస్తున్నావు"


"ఏం లేదు చంద్రం" చిన్నగా కంపించిందామె గొంతు.

చంద్రం అందరిలాగే అతి చిన్న కోరిక, సాధారణ కోర్కె నాకుంది. నువ్వు తీర్చగలవు ప్లీజ్ చంద్రం నా బిడ్డకు తండ్రివి నీవు కావాలి. ఇంకా చెప్పాలని వున్నా వస్త్రసంగా అతని గుండెలో తలదాచుకుందే తప్ప పెదవి విప్పలేకపోయింది.

"సంధ్యా మన సంగతి జగన్నాథానికి తెలుస్తుందని భయపడుతున్నావా! నేనంత దుర్మార్గుణ్ణి కాను. నీ బాధ అర్థం చేసుకోలేకపోయినా, చేరువగావచ్చిన నిన్ను దూరం చేసుకోను. కానీ నావల్ల నీకు పిల్లలు పుడతారేమో అన్న భయం కూడా అక్కర్లేదు. నేను ఆపరేషన్ చేయించుకుని సంవత్సరం కావొస్తుంది"

మేఘాలు క్రమ్మలేదు. వాన కురవలేదు. అయినా పిడుగుపడింది. ఆమె గుండె రెండుగా చీలిపోయేలా వినిపించాయతని మాటలు. పొరపాటుగా చేసిన తప్పును మరోసారి మరోసారి చేసినా తన కోర్కె తీరి తన ఆశలు పండుతాయనుకుంది. తను స్త్రీ తన ఆలోచనల పరిధి ఒకలా ఉంటే అతను - హు విరక్తిగా నవ్వుకుందామె.

*



విని యోగం

"నువ్వు రాసిన వరకట్న నిషేధం నవలని సినిమా తీస్తున్నారట నిజమేనా?" కిషోర్‌ని అడిగాడు నరసింహం.

"నిజమే!" అన్నాడు కిషోర్.

"ఎవరు తీస్తున్నారు?"

"నేనే! నా మామగారు ఇచ్చిన కట్నం డబ్బుతో...!" జవాబిచ్చాడు కిషోర్.

కె.కిరణ్‌కుమార్ (హైదరాబాద్)


"మెరి"

...మిరిమిట్లు గొలిపే ప్రపంచ ప్రసిద్ధిపొందిన 22ct. గోల్డు కవరింగు నగలు!

తరములకు తారవంటిది! అందాన్ని అధికమించేది అందరిని ఆకర్శించేది, గ్యారంటీతో ఎనలేని డిజైన్లులతో మురిపించేది. అందులో మీకు కావలసిన నగల నెంబర్లు గుర్తించండి. ఆ నగలు మీకు పంపబడును. వి. పి. పి. చార్జీలు ఎక్స్ట్రా. క్యాటలాగు ఉచితముగా పంపబడును. వెంటనే వివరములకు వ్రాయండి.




MERI GOLD COVERING WORKS
P.O. BOX : 1405, 14, RANGANATHAN STREET, T. NAGAR, MADRAS-600 017.